
# ధిలాసా

రమా నరసింహం

కౌశవర్షుల




ప్రభాతం
నేలకు నాలుగు చెరగులా
పరచుకున్న చీకట్లను
తరిమి తరిమి కొడుతోంది.
అయినా
కొంతమంది
మనుషుల మనసుల్లా
మూసిన కిటికీలతో చీకటి
కోణంలా ఉందా గది.
ఆగదిలో
ఆకలి మాపుకోడానికి
మళ్లీ
పులి మేకా ఆటమొదలయ్యింది.
కొంతసేపటికి
తృప్తిగా త్రేన్చుకుంటూ
పులి బైటికెళ్లింది.
అలసిన మేక
నేలపై వాలిపోయింది.

*     *     *

తలుపులు నెట్టుకుంటూ గదిలో కి రాబో యిన పార్వతమ్మ చివాలున పాదం వెనక్కు తీసుకుంది.

గదిలో ఓ పెడగా పెట్టిన బస్తాల్లోని బియ్యపు గింజలు చాలా మేరకు ఆ గదంతా విరజి మ్మెసున్నాయి.

వైరుతో అల్లిన ఫ్లవరు వాజులో సర్దిన ప్లాస్టిక్ పువ్వులు నేలమీద అక్కడక్కడా దొర్లు తున్నాయి.

పోయినవి పోగా మిగిలిన పాతకాలం నాటి రెండు పేముకుర్చీలూ తలక్రిందులుగా ఎడా పెడా పడున్నాయి. మంచంమ్మీద పరచిన కొత్త పువ్వుల దుప్పటీ నేలమీద ఒరాడుతోంది. చేతి కందిన ప్రతి వస్తువునీ యథాశక్తి ఉపయో గించిన దాఖలాలు నిర్దుష్టంగా కనిపించుతు న్నాయ్.

మొత్తంమ్మీద స్టోర్‌రూమ్ కమ్ బెడ్‌రూమ్ చెల్లాచెదురయిన వస్తువులతో చిందరవందర గా ఉంది.

సరే.. ఇంతకీ పిల్లది ఎక్కడుందో.. కని పించదేం" ప్రక్కవాటాలో ఉండే సరోజ అడి గేసరికి.

"మరి.. ఎక్కడుందబ్బా ఇది" అని, "సీతా.." అంటూ పిలిచింది పార్వతమ్మ, నిద్రలో దొర్లడం అలవాటు. మంచం క్రిందకు గానిపోలేదు కదా.." అనుకుంటూ, క్రిందకు వంగిచూసింది. ఆవిడ ఊహించినట్టుగానే 'పిల్లది' ఒళ్లెరక్కుం డా పడి నిద్రోతోంది అక్కడ.

లేపగా.. లేపగా మంచం క్రింద నుంచి లేచొచ్చిన పిల్లదాన్ని చూపులతో తడిమేసిన పార్వతి కళ్లు తృప్తితో కళుక్కుమన్నాయి.

సరోజకి మాత్రం

బుగ్గనగాట్లూ, చిట్లిపోయిన పెదవులు, ఏడ్చి ఏడ్చి ఉబ్బినట్లుగా ఉన్న కళ్లు చూడగానే కడుపు దేవేసినట్లుగా అయ్యి, ఒక్క ఉదుటు న వెళ్లి పిల్లదాన్ని అక్కున జేర్చుకుంది.

మరుక్షణం గట్టు తెగిన గోదావరి ప్రత్య క్షమయ్యింది.

పిల్లదాన్ని, గదిని పరికించిన వారెవరి కైనా అక్కడ యథాశక్తి బీభత్సరసంపరిపోషింప బడ్డట్టు తెలుస్తుంది. అయితే వారందరికీ అక్కడ బలాత్కారం జరిగినట్లు రూఢిగా ఒప్పుకు తారు.

అదిగో.. అప్పుడే దోషికూడా రంగప్రవేశం చేసాడు. అయితే అతగాడిని ఏ కోర్టూ ... చేయలేదు.

ఎందుకంటే

దోషిగా ఎంచబడుతున్నవాడు పెళ్లికొడుకు ఆ గది శోభనపుగది.

ఇరవయ్యేళ్లూ, పాతికేళ్లూ పైబడ్డ ఆడవా ళ్లు 'కూడా శోభనపుగదుల్లో మొగుడికో ... లొంగరు.

"అసలు లొంగడమనే ప్రశక్తెందుకు ...

# ఆడపిల్ల ఓసారి వీధిలో కొస్తే...



దయ్యా చాదస్తపు మగడా" అని చలం భక్తులెవరైనా ఉంటే విరుచుకు పడనూవచ్చు. పాసిబుల్...

"కాని అప్రస్తుత ప్రసంగం." అని నేర్యాసే వాళ్లే ఎక్కువగదా, మరంచేత పదమూడేళ్లయినా నిండని సీత మొగుడికోపట్టాన లొంగిందా? అబ్బే, కొంత అల్లరీ, అగమూ చెయ్యడం సహజం. అలా అని మనసుకి సర్ది చెప్పుకోవాలంటారు లోకజ్ఞానం ఉన్నవాళ్లు.

అది లేనివాళ్లు పదమూడేళ్ల పిల్లని ఆ స్థితిలో చూడగానే "బాల్యవివాహాలరద్దు చట్టం"

క్రింద పెళ్ళికొడుకుని, పెళ్లితల్లిని దోషిగా నిల బెట్ట ప్రయత్నం చేయబోయినా....

అనక

జామీనిచ్చేవాళ్ళులేక న్యాయం చట్టాల ల్లోనూ, 'లా' పుస్తకాల్లోనూ బంధించబడి ఊపి రాడక గిలగిల్లాడుతోందని గ్రహిస్తారు. ఇక్కడ కూడా అదే జరిగింది.

* * *

ఏదైనా శరీరానికి అంటుకున్న మురి యితే, కడిగితే పోతుంది. కాని ఇక్కడ అది అంతర్వాహిని.

ఈ విషయం పదమూడేళ్ల పిల్లకెలా తెలు స్తుంది?

అంచేత అరగంటబట్టీ

"ఛీ..ఛీ.. గలీజ్" అంటూ ఒంటిన సబ్బు అరగతీసేస్తోంది సీత. కాని ఎంతరుద్దుకున్నా తృప్తిగాలేదు.

తన శరీరాన్ని జూస్తే రోతగా అనిపించి, ఏం చెయ్యాలేక భోరున ఏడుస్తూ కూచుంది సీత.

ఇదేదో అసహ్యపడవలసిన/ సిగ్గుపడవల సిన అనుభవం అనుకోవడంవల్ల, మొగుడు చెప్పినట్లు మసలుకోవడం, అతగాడు కోరిన ప్పుడల్లా శరీరం యివ్వడం, అతగాడికి వ్యతి రేకం చెప్పకపోవడం, అందుకు తల్లి వత్తాసి వ్వడం, ఇదంతా చాలా జుగుప్సగానూ, అస హ్యంగానూ ఉంది. సీతకి, ఇలాంటి ఛండాల మంతా జీవితాంతం భరించాలన్న ఊహే ఆ పిల్లనేచోట నిలవనియ్యటంలేదు.

అలాకాదు.. ఇలా.. అని విడమరిచి చెప్పే పాటి ఇంగితం సీత మొగుడుకి లేకపోయే. సీత వయసుకి ఎలా ఉంటుంది? అందుకే తన ఊహలూ, కోర్కెలూ ఎవ్వరితోనూ చెప్పుకో కపోవడం వల్ల సీతలో దాంపత్యజీవితం గురిం చి చాలా తప్పు అభిప్రాయాలు బయలుదే రాయి.

ఈ అజ్ఞానం అధికమైన దుఃఖాన్ని బాధనీ కలిగిస్తోంది సీతలో. ఇదంతా ఓ కంట గమ నిస్తూనే ఉన్న ప్రక్కవాటా సరోజ, తీరిగ్గా కూచుని పేలు చూసుకుంటున్న పార్వతమ్మతో "తండ్రిపోయిన ఏడే పిల్లకి పెళ్లి చేసాం. మీనమ్మకాలు మీవి. పోనీ ఆ తర్వాతనైనా మరో నాలుగేళ్లదాకా వాయిదా వేస్తే బావుండి పోయే ది" అంది మెల్లిగా. "బైటవాళ్ళెవరూ కాదుగా. మీ తమ్ముడే అయెను" అని కూడా అడిగే సింది ఉండబట్టలేక.

ఈవిడకెందుకో మాగొడవ అని మనసులో పళ్లు నూరుకుంటూ పైకి మాత్రం "ఎంత తమ్ముడైతే మాత్రం. పాతికేళ్ల పైబడ్డవారు. అందుకే వాడుండేది కూడా ఇక్కడే. ఆకాస్తపాటి ఎడం కూడా తియ్యకపోతే ఎదురుగుండా మిఠాయి పొట్లం పెట్టుకుని, చొంగ కార్చుకుంటూ బైట పోయి కొనుక్కుతినే పరిస్థితి మనకుగా మనం కల్పించినవాళ్ల మవుతాం. అంత నిష్టూరం కంటే ఆదినిష్టూరం మేలని... ఏదో... కొత్తలో అలా ఉంటుంది. ఆనక రాత్రెప్పుడవుతుందా అని ఒళ్లంతా కళ్లు చేసుకుని మరీ ఎదురు చూస్తుం ది. మీరే చూస్తారుగా" అనేసి, గొంతు బాగా తగ్గించి, "మనమంతా అలానే కాదుటండీ..." అని కూడా రెట్టించింది "అయ్యో.. సిగ్గులేని తనమూ" అని మనసులో ఆవిడ వైఖరిని చీద రించు కుంటూ. "వస్తానండీ, పనుంది.." అంటూ లేచ్చక్కాపోయిందావిడ.

* * *

వీధిగుమ్మానికి జారగిలబడి స్కూలుకెళ్లే పిల్లల్ని కళ్లింతచేసుకుని చూస్తూ నిల్చుంది సీత.

"పెళ్లయింతర్వాత ఇంకా చదువెందుకు" అని స్కూలు కెళ్లడం మానెయ్యమంది సీతని పార్వతమ్మ.

చెల్లెళ్లని మాత్రం టెన్త్‌వరకూ చదివిస్తుం దిట. అనక వాళ్లిష్టంట. హూ... వాళ్లనేలా తన నేలా ఎందుకు చూస్తుందో తెలిసినా అలా బాధపడడం అలవాటైపోయింది సీతకి.

ఏంతపనిలో ఉన్నా ఆవేళకి స్కూలుకెళ్లే పిల్లల్ని చూస్తూనిల్చోడం అలవాటైపోయింది ఆ అమ్మాయికి.

ఆ రోజూ కూడా అలాగే నిల్చుంది. తనని చూసి కూడా పలకరించకుండా వెళ్ళిపోతున్న స్నేహితురాలిని "అనూ... నాతో మాట్లాడం లేదేం..." అంటూ అడ్డగించింది సీత. ఏంచె య్యనే.. నాకు మాట్లాడాలనే ఉంటుంది. కానీ మా అమ్మే.. అంటూ నసుగుతున్న స్నేహితు రాలిని "ఊ.. మీ అమ్మ ఏమందేం" అని నిలేసింది.

"నువ్వు చిన్నపిల్లవి. పెళ్లయిన వాళ్లతో ఏం మాటలుంటాయ్? అందులోనూ చదువు కూడా మానేసిందిగదా.." అంది మా అమ్మ. "కానీ అనూ... నా కంటే ఓ ఆర్నెల్లు నువ్వే పెద్దని కదా చెప్పావ్ ఓసారి.." అంటూ గుర్తు చెయ్యబోయింది సీత.

"అవునను కో, కానీ పెళ్లయ్యింది కదా నీకు. అందుకని నువ్వు పెద్దవాళ్లతో సమానమంట. మా అమ్మ చెప్పింది, నీతో మాట్లాడితే ముది కబుర్లేవస్తాయిట నాకు." చిన్నబుచ్చుకుంది సీత.

"కానీ సీతా నువ్వంటే నాకెంతో ఇష్టం. నీకు తెలుసుగా..." "మా నాన్నకి కూడా నేనంటే ఎంతో ఇష్టం.." గర్వంగా అంది సీత.

## ఎవరి తిప్పలు వారివి

లోకసభకు, రాష్ట్రశాసన సభకు ఒక్క సారే ఎన్నికలు జరపాలని తెలుగు దేశంవారు గోలగోలగా అరుస్తున్నారు. ఇందులో ఏదో కిటు కుందే మోనని కాంగ్రెస్(ఐ)వారు గంభీరంగా బిక్కుబిక్కుమంటున్నారు. ఎలా చేయాలో తెలి యక ఢిల్లీపెద్దలు పంచాంగాలు తిరగేస్తు న్నారు. రెండింటికీ ఒక్కసారే ఎన్నికలు పెడితే, బోఫోర్స్ బోఫోర్స్ అంటూ దేశం మీదపడి ఈ ట్రిప్పుకు గట్టెక్కవచ్చునని తెలుగుదేశం నాయుడు'గారు శ్రీ చంద్రబాబు నాయుడు ఆలోచనట. విడివిడిగా ఎన్నికలు పెడితే, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు బయట పడిపోతాయని ప్రతిపక్షాలు కూడా ఇబ్బందిగా భావిస్తున్నా యట. ఎవరి రాజకీయం వారిది. జనం నెత్తిమీద చేయి పెట్టడానికి ఏపద్ధతి క్షేమంగా వుంటుందో తెలియక కాంగ్రెస్ వారు, దేశంవారు నానా తంటాలు పడిపోతున్నారు.

"అవుననుకో కాని..ఇప్పుడు మీ నాన్న లేడుగా.."

"అవును, లేడుగా.. అందుకే పెళ్ళి చేసింది మా అమ్మ." దిగులుగా అంది సీత.

"పోనీలే సీతా నువ్వలా దిగాలుగా ఉండకు, మా అమ్మచూడకుండా ఇలా అప్పుడప్పుడు నీతో మాట్లాడుతూ ఉంటాను.." అంటూ ఓదార్పుగా అంది అను.

అంతే. అంతవరకూ దిగుల్లూరిపోయిన కళ్లు రోషంతో పదునుతేరాయి.

ఉన్నట్టుండి పెద్దపెట్టున "ఏవఖర్లేదు నేనే నీతో మాట్లాడటం మానేస్తున్నా.. నీతోనేకాదు. నేనెవర్తోనూ మాట్లాడను. పో.. పో నువ్విక పో.." అంటూ ఏడుస్తూ ఇంట్లోకెళ్లిపోయింది సీత.

ఆ ఏడుపు.. అలా ఎంతసేపో..

ఏ బాధ తెలియనంతగా ఏడుపు.. మహా ధృతంగా..

మనసంతా ఏహ్యం.

దైన్యం అవమానం.

ఆ బాధ

అంతుదరి కానరాని బాధ.

### జామీన్

"రామేశం నువ్వు జైలు కెళ్ళావ్ ఎందుకు?"

"అప్పులవాళ్ళ బాధ నుండి తప్పించు కోవాలని"

"మరి వచ్చేశావేం?"

"ఒక అప్పులవాడు జామీన్ ఇచ్చి విడుదల చేయించాడు"

- పద్మశ్రీ(మాణిక్యారం)

ఆనందమేఘాల అంచులన్నా చూడనిదే విషాదపుటగాధంలో పడిపోయిన వ్యక్తి బాధ అది.

చెల్లెళ్లే కాదు. తన ఈడుపిల్లలెవరు ఎదురైనా ఏదోతప్పు చేసినదానికిమల్లే తలనేలను వాల్చేసి, తప్పుకు తిరిగేది సీత. దొడ్లో ఆడపిల్లలంతా చేరి ఆటపాటలతో హోరెత్తిస్తున్నా వాళ్లకేసి కన్నెత్తి చూసేదికాదు. తనేదో తనలోకమేదో అన్నట్టుగానే ఉండేది.

ఆరోజా అంతే.

ఓ ప్రక్క పిల్లలంతా చేరి కేరింతలు కొడుతుంటే, బేసిన్నిండా బియ్యం పోసుకుని బాగు చేస్తున్న సీతతో "దొడ్లో పిల్లలంతా చేరి గుజ్జనగూళ్లాడుతున్నారు. పోయినువ్వూ ఆడుకోరాదుటమ్మా.. ఎప్పుడు చూసినా ఏదో ఒక పని చెయ్యకపోతేనూ" అభిమానంగా అంది సరోజ.

వెంటనే "ఆ ఆటంటే నాకు ఒళ్లుమంట.. అయినా నేనేం చిన్నపిల్లని కానుగా" సీత గొంతులో ఉన్న కోపం కళ్లలో లేదు. ఆ కళ్లలో నీళ్లు సుళ్లు తిరుగుతున్నాయి. వాటినల్లా రెప్పలమధ్యే ఒత్తిపట్టింది. బేలమంటూ పైకి ఏడవడానికి సీతేం చిన్నపిల్ల కాదుగా. ఆరునెల్లు ఎంతలోకి గిర్రున తిరుగుతాయ్. ఆ తర్వాత పాపలాంటి సీతమ్మతల్లి ఒళ్లో బుజబుజరేకుల పాపడుంటాడు.

పాపకి మరోపాప.. ఇలాంటి తల్లులెంత మందో.

* * *

"నా చిన్ని భార్య. అచ్చంగా నాదే" అని

## ఎయిర్ హోస్టెస్ కావాలనుకున్న రామేశ్వరి!



తొల్లూరి రామేశ్వరికి దేశవిదేశాలు పర్యటించాలంటే చాలా యిష్టం. అందువల్ల రామేశ్వరి తన అక్కలాగే తాను ఎయిర్ హోస్టెస్ కావాలనుకుంది. కానీ ఆవిడ ఫ్రెండ్స్ ఆవిడను సినీఫీల్డులోకి వెళ్లమని పట్టుబట్టారు. అందుకే ఆవిడ పూనాలోని ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది.

అక్కడ శిక్షణ పొందివచ్చి సినిమాల్లో అవకాశం కోసం మూడు సంవత్సరాలు సంఘర్షణ సలిపింది. ఆ తర్వాత సినిమాల్లో ఛాన్సు కొట్టేసింది.

ఈ సంఘర్షణ కాలంలో సినిమాల్లో కనుక ఛాన్సు దొరక్కపోతే మళ్లీ ఎయిర్ హోస్టెస్ ఉద్యోగం కోసం ట్రై చేసేదాన్నే అంటుంది రామేశ్వరి.

కాగా "దుల్హన్ వహీ జో పియామన్ భాయే" చిత్రంలో ఈవిడ మంచి పేరు తెచ్చుకుంది. అప్పటినుండే ఆవిడ చిత్రసీమలో నిలదొక్కుకుంది. యిక సినీఫీల్డు నుండి రిటైర్ కావాలనే ఉద్దేశం తనకు లేదంటున్నది. హీరోయిన్ పాత్రల తరువాత క్యారెక్టర్ పాత్రలను కూడా ఒప్పుకుంటానంటున్నది.

నాథ్.

మురిసిపోతూ విరిసీవిరియని సీత యవ్వనాన్ని, అనవితనపు లావణ్యాన్ని రెండు జేతులా జార్చుకుంటూ అక్కగారి మనసులోనే కృతజ్ఞత లర్పించుకుంటూ హాయిగా నిద్రపోవడం సీత మొగుడి రాత్రి కార్యక్రమం.

అయితే

అనవ్యామని, బాధఅని, భయమని మొర పెట్టుకోడం సీతదినచర్య.

ఆ వేడుకోళ్ళకి ఫలితం ఉండదు.

ఆ దీనాలాపాలకి అక్కడ శ్రోత ఉండదు.

నలిగిన శరీరం

అలసిన మనసుతో

చీకటి రాత్రుల్లు

తననుండి

నిర్దాక్షిణ్యంగా, బలవంతంగా లాగివేయబడిన

బాల్యం,

ఆకాశంలో మినుకు మినుకుమనే ఒంటరి నక్షత్రం లాంటి బాల్యం, అందని చందమామలా

ఊరిస్తూండగానే

సీత రెండోకాన్పుకి రెడీగా(సిద్ధంగా) ఉంది.

"పిల్లొచ్చినవేళా.. గొడ్డొచ్చినవేళా అన్నారు. సరిగ్గా ఈ సీతమ్మ తల్లి ఇలా భూమ్మీద పడిందో లేదో మారెండెకరాల పొలానికి కాళ్లొచ్చేసాయి.

అంతతోసరా..

ఇది పుట్టుకొచ్చి తనవెంట మరో నలుగురు దరిద్రదేవతల్ని ఏటా భూమ్మీద పడేయించింది.

అంతతో సరిపెట్టినా బావుండిపోను.

అలా చాపెక్కిందో లేదో ఇలా గుండ్రాయిలాంటి మా మరిది కాస్తా హరీమన్నాడు.

దీని పెళ్లి ఈసుతలపెట్టామోలేదో.." అంత వరకూ పెద్దగా మాట్లాడుతున్నదల్లా బొటా బొటా కారుతున్న కన్నీళ్లని చెంగుతో అద్దుకుంటూ "ఆ మారాజుకాస్తా పోయారు" అని ముక్కూమొహం ఏకవయ్యేట్టు కూర్చుంది.

మళ్లీ మరోనిమిషానికి "అక్కయికి సాయం చేసినట్లుంటుంది అని పెద్దమనసుతో ఈ నష్టజాతకురాలిని పెళ్లి చేసుకున్న తమ్ముడికి ఏమిచ్చింది? ఇంట్లో ఉన్న ఆడమూక సరిపోలేదని మరో ఇద్దరు ఆడదయ్యాల్ని కనిపారేసింది. ఈ ఇంటికి ఇదోపెద్దశని. ఈ శని విరగడైతే బావుణ్ణు. ఓ ఏడుపేడిచి ఊరుకుందును" అన్నా. ఇదిగో.. ఈ కాస్తా అన్నందుకే అది నిద్రమాత్రలు మింగాలటమ్మా..? ఓ అత్త పోరా.. ఆడబిడ్డ పోరా .." అంటూ చూడవచ్చినవారిని నిలేస్తోంది పార్వతమ్మ.

* * *

రెండేళ్ల పెద్దపిల్లని, నెలన్నా నిండని రెండో పిల్లని చూస్తుంటే అమ్మో.. ఎంత గండం గడిచిందీ.. నేనే గనక చనిపోయుంటే, ఆ ఆలోచనని సైతం భరించలేని దానిలా పిల్లలిద్దరినీ గుండెలకదుముకుంది సీత.

అలా అయ్యుంటే బహుశా తనీ నిందాని ష్ఠూరాలతో కూడిన జీవితాన్నించి తప్పుకుని ఉందును. కానీ.. ఆ తర్వాత? పిల్లలగతి..? కూతురినే సరిగ్గా చూడని తల్లి, ఆకూతురి పిల్లల్ని చూస్తుందా.. వాళ్లకో ఆలనాపాలనా ఉంటుందా..? భర్త మళ్లీపెళ్లి చేసుకుంటే.. సవతితల్లి ఆ పిల్లల్ని ప్రేమగా చూస్తుందా?

తండ్రిని మింగిన పేరు తనకి.

తల్లిని మింగిన పేరు పిల్లలకి.

మళ్లీ చరిత్ర పునరావృతం అయ్యుండేది.

ఈ పిల్లలకోసమైనా నేను బ్రతకాలి.

బ్రతకాలి అన్న ఆలోచన ఇంతై ఇంతింతై వటుడింతగా పెరిగిపోతోంది సీతలో.


యుగయుగాల నిద్రలోంచి మేలుకున్న వ్యక్తి పరిస్థితి సీతది.

ఎండ చంద్రనిప్పులు చెరుగుతోంది.

వడగాలులు ప్రచండంగా వీస్తున్నాయి. చిన్నపిల్ల స్కూలు కెళ్ళడానికి వీలుగా ఉంటుందని పిల్లస్కూలుకి దగ్గరగా ఇల్లు మారింది సరోజ.

ఫస్టుక్లాస్ చదువుతున్న కూతుర్ని లంచ్‌కి ఇంటికి తీసుకెళదామని వస్తున్న సరోజకి "బావున్నారా..?" అంటున్న పరిచిత కంఠం వినపడింది.

ఎవరా అని తలప్రక్కకి తిప్పి చూడబోయేసరికి ఒళ్లో పసికందు. ప్రక్కనే రెండేళ్ల పిల్ల నెత్తిమించి లాక్కున్న చెంగుని ఒళ్లో పడుకున్న పసిపిల్ల మీదుగా కప్పి, ఒక చెయ్యి పిల్ల తల మీదుగా వేసి, వళ్లమీద ఈగలు ముసరకుండా రెండో చేతిని వినసకర్రలా గాల్లో ఆడిస్తోన్న సీత కనబడింది.



‘హాయ్.. సీతా.. బాగున్నావా.. ఎండలో ఈ పిల్లల్నేసుకుని.. ఈ స్థితిలో చివరికిదా నువ్వు చేసేది.. ఛా.. ఛా.. అంటూ బాధగా పలకరించింది సరోజ.

“ఏం.. నాకేం.. హాయిగా ఎళ్లమ్ముకుంటున్నాను.” ధీమాగా అంది సీత. “వళ్ల దుకాణం కెదురుగా కుర్చున్నావ్. నీ దగ్గరెవరు కొంటారేంటి.” అనుమానంగా అడిగింది సరోజ.

మీకు తెలిందేముంది. షాపుల్లో కొనాలంటే బేరాలాడకూడదు. వాళ్లు చెప్పిన ధరకే కొనాలి. మా దగ్గరలాకాదు. అంచేత వాళ్ల దగ్గర కొనేవాళ్లు వాళ్ల దగ్గర, మాదగ్గర కొనేవాళ్లు మా దగ్గర కొంటారు. రోజుకి పదిరూపాయల్దాకా కళ్లజూస్తా. అదీ/రోజల్లా కూర్చోనక్కర్లేదు.” సీత కళ్లలో ఎంత తృప్తి.

“దీనికంటే ఏదో షాపులోనే సేల్స్‌గర్ల్‌గా జేరచ్చుగదా..?” అన్న సరోజ ప్రశ్నకి, “సెవెన్ చదివినదాన్ని ఎవరిస్తారండీ.. దానిక్కూడా టెన్త్ పాసై ఉండాలి. అందునా చంటిపిల్లల తల్లిని, వాళ్లకవన్నీ మైనస్‌పాయింట్స్. ప్లస్ ఏదీలేదు. తెలిసినవాళ్ల ద్వారా ట్రైచేద్దామన్నా మళ్లీ ఈ పిల్లల్ని అమ్మదగ్గరేగదా వదలాలి.

అలా చేస్తే, “ఎవరు కన్నబిడ్డరా ఎక్కెక్కి ఏడుస్తున్నారు” అన్నట్టుగానే ఉంటుంది.” అన్న సీత ఆ ఊహే భరించలేనిదానిలా పిల్లలిద్దర్నీ అక్కున చేర్చుకుంది “ఈ నా పిల్లలు నన్నంటే ఉండాలి. వాళ్ల అమ్మలా అనుక్షణం భయంతో, బెంగతో, సందేహాలతో, సందిగ్ధాలతో, ఆత్మన్యూనతతో కాకుండా, స్వచ్ఛంగా, స్వేచ్ఛగా అమ్మ కమ్మటి ప్రేమలో చల్లని తల్లుల్లా ఎదగాలి. అలా ఎదగాలంటే ఇంతకు మించిన మార్గంలేదు మరి. అయినా నాకేం.. ఇలా ఓపిగ్గా ఓ రెండేళ్లు గడిచాయంటే నేనూ ఓ చిన్న వళ్ల అంగడీ పెట్టుకోగలుగుతా. అంతవరకు పిల్లలు ఇలా ఎండావానా అనకుండా నాతోనే ఉంటారు.

అయినా

“ఎంత కష్టపడితేనేం వాళ్లకి అమ్మ ఉందిగా.” అలా అంటున్న పదిహేడేళ్ల సీతలో

ఆడిపాడే పిల్లల్లో తను కోల్పోయిన బాల్యాన్ని శూన్యదృక్కులతో వెతుక్కునే పదమూడేళ్ల సీత కన్పించినట్టుగా అయి ఓదార్పుగా భుజం తట్టింది సరోజ.

“అయితే మీ ఆయన...”

“శవంతో మాత్రమే కాపురం చెయ్యిడానికిష్టపడే మగవాడేం జేస్తాడు..? ఆ శవం జీవంతో కదలాడుతోందనగానే బెదిరిపోతాడు.” గుంభనగా అంది సీత.

అలా అంటున్నప్పుడూ సీత చెమ్మగిల్లిని కళ్లలో నాటి బేలతనం స్థానే ధైర్యం, ఆత్మవిశ్వాసం, బ్రతుకుపట్ల ఆసక్తి, కనిపించాయి సరోజకి.

అంచేత సీత పెంపకంలో పిల్లలిద్దరూ సబలలే కావచ్చు, అని ఆశపడింది సరోజ.

దేశంలో పులుల సంఖ్యతో పాటు

మేకల సంఖ్యకూడా తగ్గవచు

ఈ రెంటితో పాటు

లోకజ్ఞానుల సంఖ్య కూడా.. ఇలా ఆశపడుతున్న తన మనసుని “ఈమాత్రానికే” అని కోప్పడింది సరోజ.

మరునిమిషంలోనే

స్త్రీల సమస్యలు రూట్స్ఆఫ్‌ది ప్రాబ్లమ్స్ కాకపోయినప్పటికీ సోషల్ రివల్యూషన్ అనేది సోషల్‌రిఫార్మ్స్‌తోనే ప్రారంభమవుతుంది. అని,

అలా సీతనే తలచుకుంటూ “క్వాంటిటీ క్వాలిటేటివ్ ఛేంజ్ తీసుకొస్తుంది.” తృప్తిగా మనసులో అనుకోబోయిందల్లా పైకే అన్న సరోజతో “మీరేమంటున్నారో తెలీడం లేదు నాకు. నేనేవన్నా మీలా చదువుకున్నానా పెట్టానా” చిన్నబుచ్చుకున్న మొహంతో అంది సీత.

“పిచ్చిదానా.. మేం పుస్తకాల్లో చదివిన దాన్ని నువ్వు నీ జీవితానుభవం ద్వారా గ్రహించావు. అంచేత చదువుకోలేదని నిన్ను నువ్వు చిన్నబుచ్చుకోకు వస్తా..” అంటూ స్కూలువైపు అడుగులు వేసింది సరోజ.

* * *

ఇప్పుడు

సీత చూపులో, మాటలో, అడుగులో తడబాటులేదు

తన జీవితంలో ఈ కొద్ది రోజుల్లో అసాధ్యం, అసంభవం అనేది ఏదీలేదని గ్రహించింది సీత.

“తల్లితండ్రులు లేదా మొగుడి కనుసన్నల్లో పెరిగిన ఆడపిల్లకు బాహ్యప్రపంచం క్లిష్టమైనదిగా అనిపించవచ్చు.

కాని అది వట్టి ఊహ.

ఒకసారి బయటికంటూ వచ్చిపడ్డాక నడవడానికో బాట అనేది ఉంటుంది.

అయితే చాలా మంది దృష్టిలో “అది బాట కాకపోవచ్చు. కాని అది కూడా ఒక బాటే.”

అలా అంటున్న సీత గొంతులో ఎంత ధీలాసా!

సీతలాగే చిరకాలం నుంచి కొంతమంది నడుస్తున్న బాట అది.

అది ఎత్తుపల్లాలమయం.

ఎల్లలసలే లేనిది.

ముఖ్యంగా కష్టసుఖాలతో, బాధామయ గాథలతో క్లిష్టమైనదే కావచ్చు.

## ఆ రాణీ ఈ రోజా

రాజులు, రాజ్యాలు పాలించే అలనాటి కథ ఇది:

ఓ మహారాజు శత్రుదేశాల మీదకు దండెత్తి యుద్ధం సాగించాల్సిన అవసరం ఏర్పడింది. కానీ కొత్తగా పెళ్ళయిన ఆ మహారాజుకు ఇంట్లో కుర్ర పెళ్ళాన్ని ఒంటరిగా వదిలిపెట్టి వెళ్ళడం ఇష్టం లేదు. అందువల్ల చాలాసేపు ఆయన యోచించి, ఒక బంగారు తాళం కప్పని తెప్పించి, ఆమె కటిప్రదేశానికి వేసేసాడు.

‘మీరిలా వేసెస్తే, మీరు యుద్ధం నుంచి తిరిగి రాకపోతే ఎలా...’ అని ఆ రాణీ అడిగిన మీదట, ఇద్దరి మధ్య ఓ ఒప్పందం కుదిరింది. అంతఃపురంలో నమ్మకస్తుడైన ఓ వృద్ధ నాయకుని వద్ద ఆ తాళం ఉంచాలని, అలాగే వుంచి ఆ రాజుగారు యుద్ధానికి బయలుదేరారు.

ఆ రాజుగారు ఊరుదాటే సమయానికి అక్కడికి అంతఃపురంలోని వృద్ధ నాయకుడు వచ్చి...‘అయ్యా..మహారాజులవారు మీరు నాకిచ్చిన తాళం నకిలీది...అసలుది కాదు అని’ చెప్పాడు. అంతవరకూ బాగానే ఉంది. అప్పుడా విషయం విన్న రాజుగారు ‘ఆ విషయం మాకు ముందే తెలుసు’ అని సెలవిచ్చారు..ఇదీ కథ...